వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
బుధవారం, 10 సెప్టెంబరు 2025



## తెలంగాణ యాస, భాషను ఎలుగెత్తి చాటిన కాళోజీ

### ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్.. కాళోజికి ఘన నివాళి

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 9 : తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి, పద్మవిభూషన్ కాళోజి నారాయణరావు అని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు..కాళోజీ నారాయణరావు జయంతి పురష్కరించుకొని బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కాలేజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు పలువురు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణయాస, భాషను తన రచనలతో లుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని,నేటితరాలకు ఆదర్శ ప్రియుడని తెలిపారు.పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని నినాదించిన ప్రజాకవి కాళోజి జీవితం అంత తెలంగాణ భాష సాహితి సేవ దిశగా సాగిందని కొనియాడారు. కాళోజీ పుట్ట జరుపుకోవడర్మారణమన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాయకులు సువిన్ యాదవ్, నక్క శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## వృత్తి శిక్షణ మహిళలకు రాత పరీక్షలు

మందమర్రి సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే): మందమర్రి ఏరియాలోని సి ఈ ఆర్ క్లబ్ లో వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం రాత పరీక్షలు నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ద్వారా మందమర్రి ఏరియాలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్ కోర్సులు నిర్వహించారు. శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాన్ని ఏరియా ఎస్ ఓ టు జి ఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ పొందిన తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఇంకా అనేక కార్యక్రమాలను నూతనంగా చేపడుతుందని అన్నారు. మహిళలు ఇలాంటి అవకాశాలను వినియోగించుకుని స్వయం ఉపాధి సంపాదించుకొని మీ కుటుంబాలకు మార్గ దర్శకంగా నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ శంకర్, రీజనల్ ఆఫీసర్ ఖాది విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ జె. అనసూయ , సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ శివకుమార్, మందమర్రి సేవాసమితి ఫ్యాకల్టీ లు పాల్గొన్నారు.




## బీసీ గురుకులంలో తెలంగాణ భాషా దినోత్సవం

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 9 వాయిస్ టుడే ప్రతినిధి: స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులతో కలిసి మొదట కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ ఆశలు, ఆశయాలకు తగినట్లుగా తెలంగాణ భాషను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు భాష గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత తెలుగు భాష ఉపాధ్యాయులపై ఉందని, తెలుగు భాష పరిరక్షణ సారథులు భాషోపాధ్యాయు లేనని అన్నారు. ఆ తరువాత తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల అసెంబ్లీ కార్యక్రమాలను మొదటినుండి చివరివరకు పూర్తిగా తెలుగులోనే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సతీష్ , పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ నారి శక్తి సిందూర్ నేషనల్ అవార్డు 2025 అందుకున్న డా. పారువెల్లి అంక విజయ దుర్గా భవాని




హైదరాబాద్, సెప్టెంబర్ 09(వాయిస్ టుడే): మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కలాభారతి సిటీ కల్చరల్ సెంటర్లో టీచర్స్ డే సందర్భంగా ఘనంగా జరిగిన వేడుకలో "భారత్ నారి శక్తి సిందూర్ నేషనల్ అవార్డు 2025" పురస్కారాన్ని పారువెల్లి అంక విజయ దుర్గా భవాని కి ప్రదానం చేశారు. ఆమె మనం ఫౌండేషన్ కోఆర్డినేటర్, ప్రముఖ టీవీ చానల్ హైదరాబాద్ సిటీ ఇన్‌ఛార్జ్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ ఫైనాన్షియల్ అనలిస్టా పని చేస్తున్నారు. అదేవిధంగా ఆమె మానవ హక్కులు మరియు వినియోగదారుల హక్కుల సభ్యురాలుగా విశేష సేవలు అందిస్తున్నారు. ఇన్సూరెన్స్ ప్రాధాన్యంతన ప్రసంగంలో ఆమె లైఫ్ ఇన్సూరెన్స్,హెల్త్ ఇన్సూరెన్స్ మరియు జనరల్ ఇన్సూరెన్స్ ప్రాధాన్యాన్ని వివరించారు.లైఫ్ ఇన్సూరెన్స్ కుటుంబ భవిష్యత్తుకు భరోసా.హెల్త్ ఇన్సూరెన్స్ ఆరోగ్య ఖర్చుల నుండి రక్షణ.జనరల్ ఇన్సూరెన్స్ ఆస్తులు, వాహనాలు, వ్యాపార రక్షణకు అవసరం."పత్రికలు సమాజానికి అద్దం.అవగాహన పెంచే శక్తి. ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలు ప్రజలకు చేరే వేదిక పత్రికలే"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికికవి,రచయిత,పోలీస్ అధికారి, తెలుగు రచన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ యలమంచిలి వెంకటరమణ, అడ్వొకేట్ పసునూరి శ్రీనివాసులు (ఘర్షణ శ్రీనివాస్), సి.ఆర్.పి.ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ (డీఎస్పీ రిటైర్డ్), జి. సుబ్బారావు యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ మరియు కల్చర్ ఆర్గనైజేషన్, మలేషియా పవన్ కుమార్, అడ్వొకేట్ గాయకుడు డా.వేమ్పటి శ్రీరామ చంద్ర మూర్తి, తెలుగు సినిమా నటుడు డాక్టర్ ఎ. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.





# యూరియా కోసం రైతులు పడిగాపులు

వాయిస్ టుడే/ మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్9 : నవాబు పేట్ మండలం పరిధిలో కాకర్లపాడు గ్రామం రైతు వైదిక దగ్గర రైతులు భారీగా బారులు లైన్ గా ఎండలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రజాపాలన వ్యవస్థలో ప్రజలకు అవస్థలు రైతన్నకు తీరని కష్టం యూరియా సరఫరా కేవలం 2 70 బ్యాగులు రాదా రైతులు 500 మంది పైగా ఉదయం నుంచి పడిగాపులు కాస్తూ ఉండగా పెద్ద రైతుల నుండి చిన్న రైతుల వరకు యూరియా కొరత ఉన్నందువలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాని ఇవ్వాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒక రైతుకు ఒకే బ్యాగు ఇవ్వడంతో సరిపోవడం లేదు కనీసం ఎకరాకు రెండు చొప్పున యూరియా బస్తాలు ఇవ్వాలని రైతులు అగ్రికల్ సొసైటీ ఆఫీసర్లకు విన్నపించుకుంటున్నారు.



## కాళోజి ఆలోచనలు నేటి యువతకు ఆదర్శం: జిల్లా ఎస్పీ జానకి,

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్9: (పాలమూరు టౌన్) కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి, కాళోజి నారాయణరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాళోజి కవిత్వం ద్వారా సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన రచనలు, ఉద్యమాలు ప్రజలకు చైతన్యం నింపాయి. కాళోజి ఆలోచనలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయి. యువత ఆయన స్ఫూర్తిని తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలి" అని పేర్కొన్నారు. కాళోజి సాధారణ ప్రజల సమస్యలను అక్షరాల రూపంలో వెలిబుచ్చి, అణగారిన వర్గాల కష్టాలను ప్రతిబింబించారని, ఆయన కవిత్వం ప్రజల హృదయాలలో ఎల్లప్పుడూ నిలిచిపోతుందని ఎస్పీ అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏఓ రుక్మిణి భాయి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, రవి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తారీకు వరకు "సేవాపక్షం"

### ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తారీకు వరకు "సేవాపక్షం"



సిరిసిల్ల :వాయిస్ టుడే: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం" కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి , వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్ ,లింగంపల్లి శంకర్ పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ. స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరం, పేదలకు, వికలాంగులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి "సేవాపక్షం" విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఓ బి సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం, శీలం రాజు ,ఉపాధ్యక్షురాలు శ్రీమతి బర్కం లక్ష్మి సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి ఈ కార్యక్రమానికి కో కన్వీనర్ పల్లం అన్నపూర్ణ సక్రియ కార్యకర్త సంతోష్ బాబు, కార్తీక్ రెడ్డి, మానుక కుమార్. సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల, శ్రీకాంత్. రాష్ట్ర సీనియర్ నాయకులు వివిధ మోర్చాల నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు కన్వీనర్ మరియు కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి



హుజూర్ నగర్ సెప్టెంబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. జీడిమెట్ల కు చెందిన న్యాయవాది బండారు సురేష్ బాబు పై కొందరు దుండగులు దాడి చేసి గాయపరిచిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచనట్లయితే దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమించి ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. వృత్తి ధర్మంలో భాగంగా తమ వద్దకు వచ్చిన కక్షిదారుల తరఫున చట్టపరంగా కేసులను వాదిస్తూ చట్టానికి లోబడి పని చేస్తున్న న్యాయవాదులపై ప్రతివాద కక్షిదారులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడులకు పాల్పడటం దౌర్జన్యాలు చేయటం బెదిరించటం న్యాయ వ్యవస్థకే గొడ్డలి పెట్టన్నారు. తమ విధుల బహిష్కరణ కు సహకరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు ధూళిపాల శ్రీనివాసరావు, ఎం ఎస్ రాఘవరావు, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ఉదారి యాదగిరి, పాలేటి శ్రీనివాసరావు, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, సైదా హుస్సేన్, రామినేని వెంకటేష్, చక్రాల వెంకటేశ్వర్లు, బానోతు శ్రీను నాయక్, గుగులోతు వెంకటేష్ నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల వేసిన మండల కమిటీకి తెలంగాణ అంబేద్కర్ సంఘంకు ఏటువంటి సంబంధం లేదు

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి




వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 9: తెలంగాణ అంబేద్కర్ సంఘంలో గతంలో పని చేసిన జన్ను నరసయ్య తుముల సదానందం పోతురాజు లాలయ్య ల పనితీరు విధానం నచ్చక సంఘం యొక్క నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయకపోవడం ఈ కార్యక్రమం చేసిన రాష్ట్ర కమిటీకి ఎటు వంటి సమాచారం ఇవ్వక పోవడంతో వీరి ముగ్గురిని 31/ 05/2022 న తెలం గాణ అంబేద్కర్ సం ఘం నుంచి పక్కన పెట్టడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి ఓ పేపర్ ప్రకట నలో తెలిపారు.తె లంగాణ అంబేద్కర్ సంఘ స్థాపించిన ప్పటి నుంచి సంఘా న్ని భుజాన్ని ఎత్తుకు న్నటువంటి రాష్ట్ర కమిటీ నాయకులని కాదని రెండు సంవ త్సరాల నుండి పని చేస్తున్నామంటు జె న్ను నరసయ్య దో మల సదానందం పోతురాజు లాల య్య కలిసి షేర్ లిం గంపల్లి మియాపూర్ ఎంబినగర్లో తెలం గా ణ అంబేద్కర్ సం ఘం పేరు మీద చేసి న రాష్ట్ర కార్యక్ర మాలు మాకు వా ట్సాప్ గ్రూపులో తె లియడంతో రాష్ట్ర కమిటీ తీర్మానం 29-5-2022 మేరకు ముగ్గురుని సంఘం నుండి పూర్తి స్థాయి లో తొలగించడం జరిగిందని ఇప్పటి నుండి వారికి తెలం గాణ అంబేద్కర్ సంఘంతో ఎలాంటి సంబంధం లేదని తె లంగాణ అంబేద్కర్ సంఘం పేరు మీద ఎటువంటి కార్యక్ర మాలు జరిపిన వారి మీద లీగల్ గా క్రిమిన ల్ గా చర్యలు తీసు కోబడ తాయని ఈ మధ్యన ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో జెన్ను నరసయ్య తూముల సదా నం దం మండల కమిటీ వేసినట్టుగా రాష్ట్ర కమిటీకి 2-09-20 25 మాకు సమా చారం అందిందని కమిటీ వేసిన వారు తెలంగాణ అంబే ద్కర్ సంఘంతో సం బందించిన వ్యక్తులు కాదని ఇప్పటికైనా వారు తెలంగాణ అంబేద్కర్ సంఘం పేరు చెప్పుకుంటూ కార్యక్రమాలు చేస్తూ తిరు గుతుంటే వారి పై క్రిమినల్ కేసులతో పాటు కఠిన చర్యలు తీసుకోబడతాయని రాష్ట్ర అధ్యక్షులు ఏ ర్పుల శ్రీహరి అంబే ద్కర్ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురా లు దాసరి మమత అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ముత్యాల జంగ య్య తెలంగాణ అం బేద్కర్ సంఘ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షు లు డి రాజశేఖర్ తెలంగాణ అంబే ద్కర్ సంఘం హన్మ కొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలంపెల్లి సె్రటేక్ తెలిపారు.